వ్యాకరణదర్పణము

(6 7 తరగతులకు)

[ప్రభుత్వ ప్రవేశక ప్రవాణిక ననుసరించి ప్రాయబడినది]

దరిశి చెంచుకృష్ణయ్య
తెలుగు పండిట్

4023/

మూలము రు —20

మ న వి

సహృదయులారా

ఆంధ్రదేశమున పెక్కు వ్యాకరణగ్రంథములు గలవు అని పండితబృందమునకు మాత్రము సులభగ్రాహ్యములై విద్యార్థులకు సులభగ్రాహ్యములు కాజాలకున్నవి కేవలము 6 తరగతులకు సరిపోవు వ్యాకరణగ్రంథములు చాల ఆరుదు ఉపాధ్యాయునిగ నేను 6 7 తరగతులకు ప్రత్యేక వ్యాకరణ మవసరమని భావించి 7వ తరగతి కామన్ పరీక్ష దృష్టియుం దుంచుకొని వ్యాకరణ దర్పణ మనుపేర చిన్ని వ్యాకరణము వ్రాసితిని

విద్యార్థులకు వ్యాకరణమనిన అశ్రద్ధ తలనొప్పి వీర్పడును ఈ రెండింటిని నా వ్యాకరణదర్పణము కొందవఱకైనను తీర్చునని నమ్ముచు విద్యార్థిలోకమున కందించుచున్నాను

ఇట్లు విద్వద్విధేయుడు

దరిశి చెంచుకృష్ణయ్య

4028

విషయసూచిక

1	వర్ణములు వాని విభాగము	1
2	ఆ ద్రభాషాపదములు	3
3	వాక్యములు వాని భేదములు	6
4	కాక్యాంగములు	9
5	లింగము వచనము	11
	పురుషములు	13
7	విభక్తులు వాని ప్రత్యయములు	14
8	కాలములు	16
9	భాషాభాగములు	17
0	ప్రకృతిప్రత్యయములు	20
1	కరణలు	21
	విరామచిహ్నములు	23
1	ఉ మాల కారము	25
4	సంధి	26
15	అకార ఉకార పరులు	27
16	ఇకార యణాదేశ పరులు	31
17	త్రిక ఆక్రోడిత పరులు	33
18	శ్చర్యాదిసంధి	35
19	గ ప డ ద వాదేశసంధి	36
20	ట్వరు ట్ల టకారసంధి	37
21	ప్రకృతాదిసంధి	38
22	పుంప్యాదేశసంధి	40
23	పఙ్క్తవర్గాదేశసంధి	41
24	టుగాగమ రుగాగమ పరులు	41
25	పంక్ష్వాది పరులు	45
26	సమాసములు	48
27	తత్పురుషము 2 కర్మధారయము	50
29	ద్వ ద్వ్యసమాసము	54
30	బహువ్రీహిసమాసము	55
31	అవ్యయీభావము 3 ఛ్ తత్పురుష	56
33	రూపకసమాసము	57
34	సమాసములు ప్రాయసపడు విద్యార్థులు చేయు దోషములు	58

అభిప్రాయములు

మా పాఠశాలలో పనిచేయుచున్న శ్రీ డి చెంచుకృష్ణయ గారు చేసిన వా కరణగ్రంథ కూర్పును చూచినపిమ్మట చిన్నవాడై యుండియు శ్రద్ధతో V V తరగతులకు సుబోధకముగ వుండు రీతి కూర్పును చేయుటలో వారుచూపిన శ్రద్ధ నాకు చాల సంతో షము కల్గించినది ఈ వా కరణగ్రంథము విదా ర్థులకు ఎంతేని ఉపయోగపడగలదనుటలో సందియములేదు అయితే ఒక సూచన చేయక మిన్నయుండజాలను ఉదాహరణములను యింక ఎక్కు వగా పొందుపరచిన బాగుండును

వారికూర్పు ప్రశంసింపదగినదేకాక ప్రోత్సాహపరువవల సిన అగత ముందని నిస్సందేహముగ భావించుచున్నాను

వారికి నా ఆశీస్సులు

కె యల్ నరసింహారావు BA BEd

ప్రధానోపాధ్యాయులు

జిల్లా పరిషత్ హైస్కూలు గూడూరు

ప్రాచీనకావ్య భాషా ప్రయోగముల నెఱుగుటకును నిర్దుష్ట రచనకును వా కరణపరిజ్ఞాన మవసరము. విద్వాన్ డి చెంచు కృష్ణయ గారు రచించిన వా కరణ దర్పణము విదా ర్థులకు భాషాభివృద్ధిని కలిగించుటలో ఎంతేని ఉపకరింపగలదు వారింకను విదా ర్థుల కుపయుక్తములగు ఇట్టి రచనలు చేయగలరని ఆశింతును

గూడూరు
7-8-1978

బి రంగాచార్య
తెలుగు పండిట్

వ్యాకరణ దర్పణము

1 వర్ణములు - వాని విభాగము

తెలుఁగుభాషలో వీబదియాఱు అక్షరములు గలవు అవి - అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ ం ఁ ః క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ఱ ల ళ వ శ ష స హ

పై అక్షరములలో అ నుండి ఔ వఱకును గల 6 అక్షరములకును అచ్చులు అనిపేరు ం ఁ ః అన్న మూడక్షరములు ఉభయాక్షరములు మిగిలిన 37 అక్షరములు అనగ క నుండి హ వఱకు గలవి హల్లులు

అచ్చులను రెండు విధములుగ విభజింపవచ్చును అవి
1) హ్రస్వములు 2 దీర్ఘములు

హ్రస్వములనగ కఱుచగ పలుకబడునవి

దీర్ఘములనగ కొంచము పొడవుగ పలుకబడునవి

1) హ్రస్వములు 7 అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ
2 దీర్ఘములు 9 ఆ ఈ ఊ ౠ ౡ ఏ ఐ ఓ ఔ

హల్లులను మూడు విధములుగ విభజింపవచ్చును అవి
1) పరుషములు 2) సరళములు 3 స్థిరములు

1) పరుషములు - కొంచెము కఠినముగ ఉచ్చరింప బడునవి అవి - క చ ట త ప (6)

2) సరళములు - తేలికగ ఉచ్చరింపబడునవి అవి -
అ ఇ ఉ ఋ ఌ (6)

3) స్థిరములు - పరుషములు సరళములుగాక మిగిలిన హల్లులు ఖ ఘ ఙ చ ఛ ఝ ఞ ఠ ఢ ణ థ ధ న ఫ భ మ య ర ఱ ల ళ వ శ ష స హ

పట్టుకనుబట్టి హల్లులయందే కొన్నికొన్ని అక్షరములకు ఒక్కొక్క నామము గలదు

1) అంతస్థములు - శ ష స హ
2) ఊష్మములు - య ర ల వ
3) అనునాసికములు - ఙ ఞ ణ న మ

తెలుగు భాషకు ఏబది యాఱు అక్షరములు గలవని తెలిసికొన్నాము కాని వీనిలో సంస్కృతభాషనుండి 19 అక్షరములు చేరియున్నవి వీని కలయికవలననే తెలుగు భాషకు అక్షరములు 56 అయినవి

సంస్కృతమునుండి తెలుగులోనికి చేరిన అక్షరములు - ఋ ౠ ఌ ౡ అను (4) అచ్చులు ఖ ఘ ఙ చ ఛ ఝ ఞ ఠ ఢ ణ థ ధ న ఫ భ శ ష అను (14) హల్లులు

మనము సంస్కృతభాషాపదములను తెలుగు పదములతో కలిపి మాటాడుచుంటిమి గదా మఱి వానిని వ్రాయవలసి వచ్చినపుడు అట్టి ధ్వనిని తెలుపు అక్షరములు తెలుగున లేకపోవుటచే ఆ పదాల్లోని అక్షరములను తెలుగున తెల్పి

పెట్టుకొనవలసిన అవసరము వచ్చినది ఈ 19 అక్షరములు గల పదములను సంస్కృతపదములని తెలిసికొనవలయును

ప్ర శ్న లు

1 తెలు గు భాషయందు గల అక్షరములెన్ని ? అవి వివి ?
2 వరుషములు, నరళములు స్థిరములు - అననేమో తెల్పుము ?
3 ఉభయాక్షరము లెన్ని ? అవి వివి ?
4 తెలు గుభాషయండు చేరిన సంస్కృత అక్షరములెన్ని ? అవివివి ?

2 ఆంధ్రభాషాపదములు

అర్థవంతమయిన అక్షరముగాని అక్షర సముదాయము గాని పదమనబడును ఆట్టి పదములు ఆంధ్రభాషయందు నాలుగు విధములయినవి కన్పించుచున్నవి అవి 1 తత్సమములు 2 తద్భవములు 3 దేశ్యములు 4 గ్రామ్యములు వీనిలో ఒక్కొక్కదానిని గురించి తెలిసికొందము

1 తత్సమములు - తత్ + సమము = దానితో సమానమైనది అనగ సంస్కృతభాషతో సమానమైనదని భావము సంస్కృతప్రాకృత భాషాపదములతో సమానమైన పదములు తత్సమములు వీనినే ప్రకృతులనియు పిలుతురు

ఉదా -

సంస్కృతము	తత్సమము
విష్ణుః	విష్ణువు
జ్ఞానమ్	జ్ఞానము
శంకరః	శంకరుడు

ఇట్లు సంస్కృత పదములచివర తెలుగు ప్రత్యయములు చేరి తత్సమము లగుచున్నవి

ప్రాకృతము	తత్సమము
సిరీ	సిరి
అగ్గీ	అగ్ని
సింగారో	సింగారము
రాణీ	రాణి

ఇట్లు ప్రాకృతపదములచివర తెలుగు ప్రత్యయములు చేరి తత్సమము లగుచున్నవి

2 తద్భవములు - తత్ + భవము = దానినుండి పుట్టినది అనగ సంస్కృత ప్రాకృతభాషా పదములనుండి పుట్టిన పదములు తద్భవములు వీనినే వికృతులనియు పిలుతురు

సంస్కృతము	తద్భవము
రథ	అరదము
పృథివీ	పుడమి
కామరసమ్	కామర

పై పదములు అరదము, పుడమి, కామర' అనునవి రథ పృథివీ, కామరసమ్ అనెడు సంస్కృతపదములనుండి పుట్టినవి

3 దేశ్యములు - సంస్కృత ప్రాకృత భాషలతో ఎట్టి సంబంధములేక తెలుగుభాషయందే అనాదిగ వాడుకలో నుండు పదములు

ఉదా - తల్లి తండ్రి అన్న అమ్మ పేరు మొదలగునవి

ఈదేశ్యములు, ఆంధ్రదేశ్యములు అన్యదేశ్యములని రెండు విధములు ఆంధ్రదేశ్యములనగ తెలుగుదేశమున అనాదినుండి వాడుకలోనుండు పదములు

ఉదా - అన్న అక్క చియ్యము మొదలగునవి

అన్యదేశ్యములు - ఆంగ్లము హిందీ కన్నడము మొదలగు నితర భాషలనుండి తెలుగునకు దిగుమతియైన పదములు

ఉదా - పేపరు (ఆంగ్లము) పెన్ను (ఆంగ్లము) బజారు (హిందీ) కాగితము (కన్నడము)

4 గ్రామ్యములు - వ్యాకరణ విరుద్ధములైన పదములు గ్రంథములలో ప్రయోగించుటకు అనర్హము గు పదములు ఈ పదములను రచనలో వాడరాదు (కేవలము పామరజనులు వాడుదురు)

ఉదా - ఎస్తాడు తెస్తాము వాండు వీండు మొదలగునవి

కొన్ని తత్సమములను తద్భవములను పరిశీలింపుము -

తత్సమము	తద్భవము
బ్రాహ్మణ	బాపన
ప్రభాతము	వఱువాత
గృహస్థు	గేస్తు
రాత్రి	రాతిరి

తత్సమము	తద్భవము
వివాహము	వియ్యము
దేవాలయము	దేవళము
విజ్ఞానము	విన్నాణము
భోజనము	భోనము
క్షేమము	సేమము
ప్రతిజ్ఞ	ప్రతిన

ప్ర శ్న లు

ఆంధ్రభాషయందుగల పదములెన్ని ? అవి వీవి ?

2 గ్రామ్యమనగానేమి ? రెండుదాహరణములిమ్ము ?

3 దేశ్యము అనగానేమి ? ఆంధ్రదేశ్యములన నేమోతెలిపి రెండుదాహరణములిమ్ము ?

3 వాక్యములు - వానిభేదములు

పూర్తి అభిప్రాయమును తెలియజేయు పదముల సమూహమునకు వాక్యమనిపేరు అనగ తెలియచేయు అభిప్రాయము పూర్తిగ ఉండవలయునని భావము

ఉదా - రాముడు బడికివెళ్ళెను అనునది వాక్యము అభిప్రాయమును పూర్తిగ తెలియజేయుచున్నది

రాముడు బడికి అనునది వాక్యమా ? కాదు అది పూర్తి అభిప్రాయమును తెలియజేయలేదు అది వాక్యము కావలయునన్న ఇంకను కొన్నిపదములు చేర్చవలయును

వెళ్ళెను శీఘ్ర వెళ్ళును అను క్రియలయందేదో ఒకటిచేర్చిన వాక్యమగును

వాక్యములు మూడువిధములు

1) సరళవాక్యము
2) సంశ్లిష్ట వాక్యము
3) మహావాక్యము

వీనిలో ఒక్కొక్క దానినిగూర్చి తెలిసికొందము -

1 సరళవాక్యము - దీనినే సామాన్యవాక్యమని యందురు వాక్యము కర్త కర్మ క్రియలతో కూడియుండునని ముందే తెలిసికొన్నారు ఈ సరళవాక్యమున ఒక్క క్రియ మాత్రమే యుండును అవగ కర్త కర్మలతో ఒక్క క్రియ మాత్రము కలసియుండును ఆది సమాపక క్రియగ నుండును

ఉదా - రాధ వీణె మీటుచున్నది ఇట మీటుచున్నది' అను సమాపక క్రియచే వాక్యము పూర్తి గావింప బడినది

అట్లే 1 కృష్ణుడు బడికి వెళ్ళెను
2 అతడు దేశమునకై సేవచేయును
3 సీత అరణ్యములో విలపించెను

మొదలగునవి సరళవాక్యములు పై వాక్యములన్నియు సమాపక క్రియలచే పూర్తిగావింపబడినవి

2 సంశ్లిష్ట వాక్యము - ఇందు సరళవాక్యములలో ఒక్క క్రియమాత్రమే గాక ఒకటి అంతకంటె ఎక్కువగాని అసమాపక క్రియలుండి వాక్యము చివరియందు మాత్రమే సమాపక క్రియయుండును

ఉదా - దేవేంద్రుడు పాలుని వేషములో వచ్చి కర్ణుని యాచించెను

పై వాక్యములో వేషములో వచ్చి ' అనుటతో అర్థము సంపూర్తి కాలేదు కారణము వచ్చి అనునది అసమాపక క్రియ యాచించెను ' అను సమాపక క్రియచే వాక్యము పూర్తి యగుచున్నది కావున పై వాక్యమునందు ఒక అసమాపక క్రియ ఒక సమాపక క్రియ గలవు కావున అది సంశ్లిష్ట వాక్యము

విద్యార్థి సత్యమును జెప్పుచు హింసలుచేయక దేశము
అ స అ స
నకై సేవచేయును
సమా క్రి

ఇందు రెండు అసమాపక క్రియలు ఒక సమాపక క్రియ గలవు

3 మహావాక్యము - అసంపూర్ణ సంపూర్ణ, అవాంతర వాక్యములతో గూడిన వాక్యమును మహావాక్యమని యందురు

ఉదా - రావణుఁడు వేకువనే లేచి ఈశ్వరుని పూజించి తెల్ల వాఱుసరికి భవనమును చేఱకొనును తరువాత మంత్రులతో సమాలోచనలు జరుపును

పై వాక్యమున అసంపూర్ణ సంపూర్ణ అవాంతర వాక్యములున్నవి కావున దానిని మహావాక్యమనవలెను

4. వాక్యాంగములు

అర్థవంతమయిన అఖిరముగాని అఖిరసముదాయము గాని పదమనబడును ఈ అర్థవంతములయిన కొన్ని పదముల సముదాయము కర్త కర్మ క్రియలతోకూడి యుండవలయును కాని కొన్ని చోటుల దు మాత్రము కర్మ లోపించుటయు జరుగును

వాక్యమునందు కర్త కర్మ క్రియలు ముఖ్యములు సామాన్యముగ వాక్యాంగములగు కర్త కర్మ క్రియలు లేనిదే వాక్యమనిపించుకొనదు కావున కర్త కర్మ, క్రియ లను గూర్చి తెలిసికొందము

1 కర్త - పనిచేయు వానిని తెలుపునది కర్త

ఉదా - రాముఁడు రావణుని సంహరించెను అను వాక్య మున సంహరించుట అను పనిని చేసినవాడు రాముడు కావున రాము డు కర్త

2 కర్మ - పనిఫలితము ననుభవించువానిని తెలుపు నది

ఉదా - కృష్ణుఁడు రాక్షసుని చంపెను అను వాక్యమున
కృష్ణుఁడు కర్త పని చంపుట అనునది
చంపుట అను పనిఫలితమును అనుభవించిన
వాఁడు రాక్షసుఁడు కావున కర్మ రాక్షసుఁడు

3 క్రియ - పనిని తెలుపునది క్రియ

ఉదా - కృష్ణుఁడు రాక్షసుని చంపెను అను వాక్యమున
పని చంపుట కావున చంపెను అనునది
క్రియ అట్లే ఏ వాక్యమునందైనను పనిని తెలియ
చేయుపదమును క్రియ యందురు

కర్త కర్మ క్రియలను తెలిసికొనువిధము -

మొదట వాక్యమునందలి పనిని తెలిసికొనవలెను
ఆ క్రియపై ఎవరు ఎవఁడ ఏది ఏవి అని ప్రశ్నలు వేసి
కొనినయెడల వచ్చు సమాధానము కర్త

ఉదా - రాముడు బడికి వెళ్ళెను అను వాక్యమునందలి
క్రియపై ఎవరు వెళ్ళెను అని ప్రశ్న వేసికొన్నచో
రాముఁడు అని సమాధానము వచ్చును అది కర్త

అట్లే క్రియపై ఎవనిని దేనిని, వేనిని, అని ప్రశ్నిం
చిన వచ్చు సమాధానము కర్మ పై వాక్యమునగల వెళ్ళెను
అను క్రియపై దేనిని అని ప్రశ్నించిన బడికి అను
సమాధానము వచ్చును దానిని కర్మ అందురు అట్లే
రాముఁడు రావణుని సంహరించెను కృష్ణుడు రాక్షసుని
చంపెను అను వాక్యములలోని కర్త కర్మలను పై పద్ధతి
ప్రకారము తెలిసికొనుము

5. లింగము - వచనము

తెలుఁగు భాషయందు మన వ్యాకరణ వేత్తలు లింగములను మూడు విధకులుగ విభజించిరి అవి 1) పుంలింగము 2) స్త్రీలింగము 3) నపుంసకలింగము

1 పుంలింగము - పురుషులను బోధించు శబ్దములన్నియు పుంలింగములు

ఉదా - రాముఁడు సోదరుఁడు తమ్ముడు మొదలగునవి

2 స్త్రీలింగము - స్త్రీలను బోధించు శబ్దములు స్త్రీలింగములు

ఉదా - సీత గీత సోదరి భార్య మొదలగునవి

3 నపుంసకలింగము - స్త్రీలనుగూర్చియు, పురుషులనుగూర్చియు గాక మిగిలిన శబ్దములను తెలుపు పదములు నపుంసకలింగములు.

ఉదా - ఫలము, చెట్టు పర్వతము మొదలగునవి

తెలుఁగునకు సంస్కృతమునకు లింగముల విభజన యందు భేదముగలదు సంస్కృతమున స్త్రీజాతికిఁ జెందినవన్నియు స్త్రీలింగములనియు పురుషశబ్దములు పుంలింగములనియు నియమమున్నట్లు కన్పింపదు

ఉదా - కళత్రము అను పదమునకు భార్య అని యర్థము స్త్రీజాతిని తెలియజేయుచున్నది కాని

వచనము - తెలుఁగుభాషయందు వచనములు రెండు విధములుగ చెప్పబడుచున్నవి అవి - 1 ఏకవచనము 2 బహువచనము కాని సంస్కృతమునమాత్రము వచనములు మూడు తెలుగున గల ఏక బహువచనములు గాక ద్వివచన మొకటి సంస్కృతమున గలదు అది యిరువురినిగూర్చి తెలుపునపుడు వాడుదురు కాని తెలుఁగుభాషయందది లేదు

ఉదా - ఇద్దఱు రాములు (సంస్కృతమున ద్వివచనము) తెలుగున బహువచనముగనే వ్యవహరింపబడును

1 ఏకవచనము - ఒకసంఖ్యను బోధించునది

ఉదా - రాముడు పర్వతము గోవు మొదలగునవి

2 బహువచనము - ఒకటి కంటె ఎక్కువ సంఖ్యను బోధించునది

ఉదా - రాములు, పర్వతములు గోవులు మొదలగునవి

పాలు నీరు అనునవి నిత్యబహువచనములు

రాముఁడు పాలు త్రాగెను ఇందు ప్రయోగింపబడిన పాలు శబ్దము నిత్యబహువచనము అట్లే నీరు అను పదియు నిత్యబహువచనము

ప్ర శ్న లు

వాక్యమన నేమి? వాక్యములు ఎన్నివిధములు?

2 సరళవాక్యము సంశ్లిష్టవాక్యము - అననేమో తెలిపి రెండేసి ఉదాహరణలిమ్ము ?

3 పదమన నేమి ?

4 వాక్యాంగము లేవి ? వానినిగూర్చి వ్రాయుము ?

5 లింగము లెన్ని ? అవి వివి ?

6 వచనములను తెలిపి ఒక్కొక్క దానికి రెండేసి ఉదాహరణము లిమ్ము ?

6. పురుషములు

ఉత్తమ పురుష మధ్యమ పురుష ప్రథమ పురుష అని పురుషములు మూడు విధములు

1 ఉత్తమ పురుష - తననుగుతించి తెలుపునది ఉత్తమ పురుష

ఉదా - నేను మేము

నేను చదువుచున్నాను

మేము చదువుచున్నాము

పై వాక్యములలోగల నేను మేము అనునవి ఉత్తమ పురుషను బోధించుచున్నవి

2 మధ్యమ పురుష - ఎదుటి వానినిగుతించి తెలుపు నది మధ్యమ పురుష

ఉదా - నీవు మీరు

నీవు చదువుచున్నావు

మీరు చదువుచున్నారు

పై ఉదహరణ వాక్యములలో గల నీవు మీరు అనునవి మధ్యమ పురుషను బోధించుచున్నవి

3 ప్రథమ పురుష - తనను ఎదుటివానిని గాక, మఱి ఎవరినో తెలుపునది ప్రథమ పురుష

ఉదా - వాడు వారు

వాడు చదువుచున్నాడు

వారు చదువుచున్నారు

పై ఉదాహరణములలో గల వాడు వారు అనునవి ప్రథమ పురుషను బోధించుచున్నవి

7 విభక్తులు - వాని ప్రత్యయములు

వాక్యములోని పదములకు పరస్పర సంబంధముగలిగించు వానిని విభక్తులందురు విభక్తి ప్రత్యయములను వాడుట వలననే పదమునకు మరియొక పదమునకు గల సంబంధము మనము తెలిసికొనుచున్నాము

రాముఁడు రావణుని సంహరించెను అనువాక్యమున రావణ శబ్దమునకు ని విభక్తి ప్రత్యయము చేర్చుటచే సంపూర్ణార్థము వచ్చుచున్నది ఆటులకానిచో రావణుడు

అని వ్రాసిన వాక్యార్థము గోచరముకాదు కావున మనము విభక్తులనుగూర్చి తప్పక తెలిసికొనవలయును

ఆ యా విభక్తులను తెలుపునవి ప్రత్యయములు తెలుగున గల విభక్తులు ఎనిమిది

విభక్తులు	ప్రత్యయములు
ప్రథమా విభక్తి	డు ము వు లు
ద్వితీయా	నిన్ నున్ లన్ కూర్చి గుఱించి
తృతీయా	చేతన్ చేన్ తోడన్ తోన్
చతుర్థీ	కొఱకున్ కై
పంచమీ	వలనన్ కంటెన్ పట్టి
షష్ఠీ	కిన్ కున్ యొక్క లోన్ లోపలన్
సప్తమీ	అందున్ వన్

సంబోధన ప్రథమా విభక్తి-ఓ ఓయి ఓరి ఓసి

పై విభక్తులయొక్క ప్రత్యయములను పదములతో కలిపి చెప్పుట -

విభక్తి	ఏకవచనము	బహువచనము
ప్రథమా	రాముఁడు	రాములు
ద్వితీయా	రాముని	రాములను
తృతీయా	రామునిచేతన్	రాములచేతన్
చతుర్థీ	రాముకొఱకున్	రాములకొఱకున్
	రామునికొఱకున్	

పంచమీ ,	రామునివలనన్	రాములవలనన్
షష్ఠీ	రామునికిన్	రాములకున్
సప్తమీ	రామునందున్	రాములయందున్
సంబోధన ప్రథమా విభక్తి	ఓ రాముడ	ఓ రాములార

అట్లే శంకరుఁడు గోవిందుఁడు గోపాలుఁడు మొదలగు వానికి విభక్తి ప్రత్యయములు చేర్చి చూచుకొనుము

ప్ర శ్న లు

పురుషములెన్ని ? అవివి ? వాని నిర్వచనములు తెలుపుము ?

2 విభక్తి యన నేమి ?

3 విభక్తులెన్ని ? అవి వివి ? వాని ప్రత్యయములు వ్రాయుము ?

4 కృష్ణుడు గోపాలుడు" అను వానికి ఎనిమిది విభక్తి ప్రత్యయములుచేర్చి వ్రాయుము ?

8. కా ల ము లు

కాలములు నాలుగు 1 వర్తమానకాలము 2 భూతకాలము 3 భవిష్యత్కాలము, 4 తద్ధర్మకాలము

1 వర్తమానకాలము - జరుగుచున్న కాలమును గూర్చి తెలుపునది వీనియం దుపయోగింపబడు క్రియలను వర్తమానకాల క్రియలని యందురు

ఉదా - రాముఁడు అన్నము తినుచున్నాడు

2 భూతకాలము – జరిగిపోయిన కాలమునుగూర్చి తెలియజేయునది వీనియందుపయోగింపబడు క్రియలు భూతకాలపు క్రియలు

ఉదా – రాముఁడు అన్నము తినెను

తినెను అనునది భూతకాలపు క్రియ

3 భవిష్యత్కాలము – జరుగిబోవు కాలమును గూర్చి తెలుపునది వీనియందుపయోగింపబడు క్రియలు భవిష్యత్కాలపు క్రియలు

ఉదా – రాముడు అన్నము తినును

తినును అనునది భవిష్యత్కాలపు క్రియ

4 తద్ధర్మకాలము – స్వభావమును శాశ్వత సత్యమును తెలుపును

ఉదా – సూర్యుడు తూర్పున ఉదయించును
భూమి సూర్యునిచుట్టు తిరుగును

9. భాషాభాగములు

తెలుగున భాషాభాగములు ఐదు 1 నామవాచకము 2 సర్వనామము 3 క్రియ 4 విశేషణము 5 అవ్యయము వీనిలో ఒక్కొక్క దానినిగూర్చి తెలిసికొందము

1 నామవాచకము – (Noun) నామమును వచించునది నామవాచకమనబడును అనగ మనుష్యులయొక్కయు

జంతువులయొక్కయు పక్షులయొక్కయు పట్టణములయొక్కయు పేర్లను తెలుపు పదములను నామవాచకము లందురు

ఉదా - రాముఁడు, సింహము చిలుక అయోధ్య మొదలగునవి ఈ నామవాచకములు నాలుగు విధములు

1 సంజ్ఞా నామవాచకము 2 జాతి నామవాచకము 3 గుణ నామవాచకము 4 క్రియా నామవాచకము

1) సంజ్ఞా - నామమును తెలుపు పదములు
ఉదా - రామతీర్థుఁడు పంజాబు

2) జాతి - పర్వతము ఆలయము (జాతినిగూర్చి తెలుపును)

3) గుణము - పిఱికితనము బాల్యము (గుణమునుగూర్చి తెలుపునది)

4) క్రియా - చదువు తిండి

2 సర్వనామము - నామవాచకమునకు బదులుగ వాడబడునవి సర్వనామములు పేరును రచనయందు మఱిమఱి వాడుటకంటె పేరునుసూచించు పొట్టిపదమును వాడుదురు దానిని సర్వనామమందురు

ఉదా - రావణుడొక రాక్షసకుటుంబమునకు చెందినవాడు ఆతడు మిక్కిలి క్రూరుడు

పై వాక్యమున రావణుడు అనునది నామవాచకము అతడు అనునది సర్వనామము అట్లే నామవాచకములకు ఒడలుగ వాడబడునవి ఇత డు వాఁడు అది నేను మేము సర్వనామము లు

3 క్రియ - ఒక పనిని తెలియజేయునది

ఉదా - చదువుట వ్రాయుట పరుగెత్తుట పాడుట పై క్రియలన్నియు పనిని తెలియజేయుచున్నవి

వాడు చదువుచున్నాడు వీడు పాడుచున్నాడు ఇట్లే మిగిలినవి తెలిసికొనుడు

ఈ క్రియలు రెండు విధములు 1 సమాపక క్రియ 2 అసమాపక క్రియ

1) సమాపక క్రియ - పని పూర్తియయినట్లు తెలియజేయు క్రియలు సమాపక క్రియలకు ఉదా - చూచెను నడచెను పూచెను పరుగిడెను వ్రాసెను మొదలగునవి

వాక్యోదాహరణములు - రాముడు బడికివెళ్ళెను తోటలోని పూవులు పూచెను

2) అసమాపక క్రియ - పని పూర్తికానట్లు తెలియజేయు క్రియలు అసమాపకక్రియలు ఉదా - చూచి వ్రాసి చదివి మొదలగునవి

వాక్యోదాహరణములు - శంకరుడు చదివి చదివి ఎద్దు దున్ని దున్ని మొదలగునవి

4 విశేషణము - నామవాచకముయొక్క గుణమును తెలుపునది వస్తువుయొక్క గుణమును స్వభావమును తెలుపునది విశేషణము

ఉదా - నల్లని తెల్లని మంచి చెడు మొదలగునవి

తెల్లని యావు నల్లని గుఱ్ఱము మొదలగునవి

రెండు మూడు మొదలగునట్టి సంఖ్యావాచకములు నామవాచకములముందు ప్రయోగించునపుడు విశేషణము లగును మూడు లోకము లు రెండు గేదెలు

5 అవ్యయము - లింగ విభక్తి వచనశూన్యము లగు పదములు అవ్యయములనబడును వీనిరూపము ఎల్లప్పుడు ఒకేవిధముగనుండును మార్పురాదు

ఉదా - ఔరౌర ఓహోహో కావున కాబట్టి మొదలగు నవి వీనికి మనకున్న విభక్తులను ప్రయోగించినను అర్థవంతములుకావు ఎన్నిచోటులందు ప్రయోగించినను మార్పురాదు

10 ద్రుతప్రకృతికములు

ద్రుతమనగ నకారము ద్రుతమంతమందుగల పదములు ద్రుతప్రకృతికములు ద్రుతసంజ్ఞగల నకారము చివరగల పదములు ద్రుతప్రకృతికములని భావము

ద్రుతము అక్కఅలేనప్పుడు కరగిపోవును నకారనుకారములు రెండును ద్రుతసంజ్ఞగలవి

ఉదా - వానిని వృద్ధమును మొదలగునవి

విభక్తులలో ప్రథమా కయి పట్టి యొక్క, కాక మిగిలిన విభక్తి ప్రత్యయములు ద్రుతప్రకృతికములు

నన్నున్ నాచేతన్, నాతోడన్ నాకొఱకున్ నావలనన్ నాకంటెన్ నాకున్ మాలోపలన్, మాయందున్ మొదలగునవి

ఉత్తమ పురుష ఏకవచనములు - వత్తున్ వచ్చెదన్
భూతకాల ప్రథమపురుష ఏకవచనము - వచ్చెన్
తద్ధర్మకాల ప్రథమపురుష ఏకవచనము - వచ్చున్
శత్రర్థకము - వచ్చుచున్ కొట్టుచున్

ఏను, నేను తాను మొదలగునవి, ఆనంతర్యార్థకము, తుము న్నర్థకము ఆశీరాద్యర్థకము (ఎడున్ తన్ మొదలగునవి) ద్రుతప్రకృతికములు

పైన చెప్పినవియేగాక మరికొన్ని శబ్దములు ద్రుత ప్రకృతికములు గలవు

ఉదా - ఎల్ల ఇఁక ఎట్టకేలకు చాల కూడ మీఁద, ఎడ ఎడల తప్ప కావున పొలె మాడిక మిగుల కడు మొదలగునవన్నియు వకారమంతమందుగలవి.

40281

11. కళలు

ద్రుతప్రకృతికములుగాని శబ్దములు కళలు అవి ప్రథమా కయి, పట్టి యొక్క సంబోధనములు (రాముఁడు,

వృక్షము విష్ణువు గిరులు కృష్ణునిగూర్చి గోపాలునికై
సూర్యునిబట్టి దేవునియొక్క రాముఁడా మొదలగునవి
ఉదాహరణములు)

ప్రథమపురుష క్రియా బహువచనము - వచ్చిరి
ఉత్తమపురుష క్రియా బహువచనము - వచ్చితిమి
మధ్యమపురుష ఏకవచన క్రియ - వచ్చితివి
మధ్యమపురుష బహువచన క్రియ - వచ్చితిరి
కించిదర్థకము - కొంచెము ఇంచుక
ప్రశంసార్థకము - చాపురే భళి
ఆశ్చర్యార్థకము - ఓహో ఆహా బ్రూర
సంతాపార్థకము - కటకట అయ్యో
క్త్వార్థకము - గ్రహించి గ్రహింపక
మొదలగునవన్నియు కళలు ఇంక అనుశబ్దము ద్రుత
ప్రకృతికముగను కళగను వ్యవహరింపబడుచున్నది

చేను పేను మొదలగు వానియందుగల ను ద్రుతము
కాదు అని కళలు శబ్దముఁతుది ను కారమున్నచో అది
ద్రుతప్రకృతికమా? కాదా? అని తెలిసికొనుటకు ఒక
మార్గము కలదు శబ్దము తుదినిగల ను తీసివేసినచో
అర్థముచెడనిచో ద్రుతప్రకృతికము చెడినచో కళయని తెలిసి
కొనవచ్చును కాని కొన్ని శబ్దములు విధిగ ద్రుత
ప్రకృతికములుగ చెప్పబడినవి

12. విరామచిహ్నములు

సామాన్యముగ విద్యార్థులు వ్యాసరచనయందును, ప్రశ్నలకు సమాధానములు వ్రాయు సమయమునను ఎచ్చట ఏయేగుఱుతులుంచవలెనో తప్పక తెలిసికొనవలయును. అట్లు గుర్తులుంచినపుడే అపూర్వాక్యములు స్పష్టముగా అర్థ మగుటకు వీలుండును విరామచిహ్నము లుండవలసినచోటు నందుంచనిచో కొన్నియెడల అర్థమే పూర్తిగ మారిపోవుట జరుగును

ఉదా - రామునితో కపివరుండిట్లనియె అనునది వాక్యము గదా

రామునితో కపివరుండిట్లనియె అని వ్రాసినగాని అర్థము సక్రమముగ రాదు అట్లుగాక రామునితో అను చోట Comma ఉంచనిచో రామునితోక అని చదువ వలసినట్లగును అప్పుడు అర్థము పూర్తిగ మారిపోవును అందువలన విరామచిహ్నములు జాగరూకతతో వాక్యము లందు వాడవలయును

రామునితో, కపివరుండిట్లనియె అని మాత్రమే వ్రాయవలెను మనము వ్రాయు వాక్యములలో ఎక్కడెక్కడ ఎంతసేపు ఆపవలయునో తెలుపుట కుపయోగించు గుర్తులను విరామచిహ్నములందురు

అని 1 బిందువు - Ful s op ప్రతి వాక్యము (పూర్తివాక్యము) చివర ఈ గుర్తు ఉండవలెను ఇది వాక్యము పూర్తియయినట్లు తెలియజేయును ( )

ఉదా - రాముడు బడికివెళ్ళెను

2 వాక్యాంశ బిందువు - Comma ఇది అసమాపక క్రియలతర్వాత సముచ్చయాదుల తరువాత కొద్దిసేపు ఆపవలసివచ్చినపుడు ఉపయోగింపబడును ( )

ఉదా - రాముఁడు అయోధ్యయందును సీత అరణ్యము నందును విలపించుచుండిరి

3 అర్ధబిందువు - Sem Co on ఇది వాక్యసముచ్చయములకు ముందు ఉపయోగింపబడును ( )

ఉదా - ధర్మజు డు కౌరవుల కుట్రను తెలిసికొనెను అయినను వారిని ద్వేషింపలేదు

4 న్యూనబిందువు - Co on దూర సంబంధము గల వాక్యము చివర ఈ గుర్తుంచవలయును ( )

ఉదా - ధర్మజుఁ డిట్లుపలికెను పెద్దల వాక్యపాలన మన కర్తవ్యము

5 ఉద్ధరణ చిహ్నములు - Inverted Commas ఎవరుచెప్పిన వా క్యములు వారు చెప్పినట్లుగ మనముచెప్పెడి సమయమున ఉపయోగించు చిహ్నములు ( )

ఉదా - బ్రహ్మ ప్రత్యక్షమై వత్సా నీకు కొలదికాలములో సుఖము కలుగును అని పలికెను

6 ప్రశ్నార్థకచిహ్నము - Mark of Interrogat on
ప్రశ్న తెలుపు వాక్యముచివర ఉండవలయును (?)
ఉదా - నీ వెవరి పుత్రుడవు?

7 రాగ చిహ్నము - Mark o Exc amat on
ఆశ్చర్యాదులను తెలుపు గుర్తు సంబోధనయందుకూడ
వాడుదురు ( )

ఉదా - అహా ఏమి నీ చాకచక్యము
వర్ణా యిటురమ్ము

13 ఉపమాలంకారము

జీవితమున స్త్రీ ఆభరణాదులను ధరించుకొని తన
అందమును ఇనుమడింపజేసికొనును అట్లే కవులచే వ్రాయ
బడిన గ్రంథములును ఛందోవృత్తములో నాయికానాయకులలో
ప్రకాశించుచున్నను వారు అలంకారములను గూర్చి తమ
కావ్యములను మిక్కిలి అలంకరించుకొందురు స్త్రీకి ఆభర
ణాదు లెంతఅవసరమో కావ్యమునకు అలంకారాదు లంత అవ
సరము వీనిలో శబ్దాలంకారములని అర్థాలంకారములని
రెండువిధములు గలవు కాని అర్థాలంకారములలో ప్రసిద్ధి
గాంచిన ఉపమాలంకారమునుగూర్చి మాత్రమే యీ తర
గతియందు నేర్చుకొందము

ఉపమాలంకారము - ఒకవస్తువును వేఱొకవస్తువుతో
పోల్చిచెప్పుట ఉపమానోపమేయములకు హృదయాహ్లాదకర
మైన పోలిక చెప్పుట ఈ అలంకారమున 1) ఉపమానము

2) ఉపమేయము, 3) సాధారణధర్మము, 4) ఉపమావాచకము అను నాలుగు భాగములు గలవు

మనము ఏవస్తువును పోల్చుచున్నామో అది ఉపమేయము ఏ వస్తువుతో పోల్చుచున్నామో అది ఉపమానము రెండింటికిగల సామాన్యధర్మము సాధారణధర్మమనబడును పోలికను తెలుపు పదము ఉపమావాచకము

ఉదా – నీముఖము చంద్రబింబమువలె ప్రకాశించుచున్నది
శర్మిష్ఠ యయాతికివలె నీవు నీభర్తకు ప్రేమాస్పదవు కమ్ము –

అను ఉదాహరణమున ముఖమును చంద్రబింబముతో పోల్చుచున్నాము కావున ముఖము ఉపమేయము చంద్రబింబము ఉపమానము రెండింటియందు గల సామాన్యధర్మము ప్రకాశించుట అది సాధారణధర్మము పోలికనుజెప్పు పదము వలె అనునది ఉపమావాచకము

14. సంధి

తెలుఁగున పూర్వపరస్వరములకు పరస్వర మేకాదేశ మగుట సంధి యందురు ఇచ్చట స్వరము అను పదమునకు అచ్చుఅని అర్థము

రెండు పదములు కలిసికొనునపుడు మొదటి పదము చివరిఅచ్చుపోయి రెండవపదముతో మొదటియచ్చు నిలుచుట సంధి యని యర్థము

రాముఁడు + అత డు అనువానియందు రాముఁడు అనుపదము పూర్వపదము (మొదటిపదము) అతఁడు అను పదము పరపదము (రెండవపదము) అనబడును

రామ ఁడ్ + ఉ + అతఁడు ఇందు పూర్వపదము చివరి అచ్చు ఉ కదా పరపదముయొక్క తొలియచ్చు అ కదా ఈ రెండింటికి బదులు పరపదము మొదటిఅచ్చు అ వచ్చుట సంధి

రాముడ్ + (ఉ +)అత డు = రాము డత డు

అట్లే సోముఁడితడు సోము డు + ఇత డు = సోముఁడ్ (+ ఉ) + ఇతఁడు = సోముఁడితడు

15 అకార, ఉకార సందులు

అకారసంధి - దీనినే అత్వసంధి యనికూడ పిలు తురు సంధిచేయునపుడు మొదటిపదము చివర ఏ అచ్చు పోవునో ఆ సంధి యనియందురు ఆ యను అచ్చు లోపిం చిన అకారసంధి యగను ఉ అచ్చు లోపించిన ఉకారసంధి యగును

సూత్రము - అత్తునకు స-ధి బహుళము అత్తు అనగ హ్రస్వఅకారము

సూత్రార్థము - పొట్టి అ మొదటిమాట చివరనున్న యెడల దానికి రెండవమాట మొదటియచ్చు కలియగ సంధి ప్రకృతిరూపములుగ మారును బహుళమునగా నిట నాలుగు రూపములు

ఉదా - రామ + అయ్య = రామయ్య (నిత్యము)

మేన + అల్లుడు = మేనల్లుడ మేనయల్లుడు (విభాష)

ఒక + ఒక = ఒకానొక (అన్యనిభము)

అమ్మ + ఎక్కడ = అమ్మెక్కడ (తప్పు) (సంధిలేదు)

సూత్రమునందుగల బహుళగ్రహణముచే స్త్రీవాచక, తత్సమ సంబోధన అవధారణాంతములకు సంధిలేదు

అమ్మ + కిచ్చెను = అమ్మకియిచ్చెను (అమ్మ అనునది స్త్రీవాచకము సంధిరాదు యడాగమము మాత్రమే గలుగును) అమ్మకియిచ్చెను అనియగును

హంస + ఏది = హంసయేది (తత్సమము)

బాలుడ + ఇటు మ్మ = బాలుడ యిటురమ్మ (సంబోధనము) మొదలగునవి

సంధిని విడదీయుట

రామ + అన్న = రామ్ + అ +)అన్న = రామన్న

సీత + అమ్మ = సీత్ + (అ +)అమ్మ = సీతమ్మ

చింత + ఆకు = చింత్ (+ అ) + ఆకు = చింతాకు

వంట + ఇల్లు = వంట్ (+ అ) + ఇల్లు = వంటిల్లు

పై యుదాహరణము లన్నింటియందును మొదటిపదము చివరి అచ్చుగు అ పోయి పరపదమందలి తొలియచ్చువచ్చి సంధి యైనది

2 ఉత్వసంధి - దీనినే ఉకారసంధి యని యందురు పై సంధివలెగాక మొదటిపదము చివరియచ్చు ఉ అయిన పుడో సంధిచేయునపు డదిలోపించిన ఉకారసంధి యగును

సూత్రము -తొత్తున కచ్చు పరంబగునపుడు సంధియగు

సూత్రార్థము - పొట్టి ఉ మొదటిమాట చివరగ నున్నయెడల దానికి రెండవమాట మొదటిఅచ్చు కలియగ సంధి నిత్యముగ కలుగును సూత్రమునగల ఉత్తునకు హ్రస్వ ఉకారమని యర్థము

ఉదా - రాము డు + అత డు = రాముఁడతడు
సోము డు + ఎక్కడ = సోము డెక్కడ
బాలుఁడు + ఇత డు = బాలు డిత డు
ఇత డు + ఎవడు = ఇతఁడెవడు

పై యుదాహరణము లన్నిటియందును మొదటిపదము చివర నున్న ఉ లోపించి పరపదమునందలి అ, ఇ ఎ లు చేరివని చూడుము

రాముఁడ్ + అత డు = రాము డతడు
సోముఁడ్ + ఎక్కడ = సోము డెక్కడ
బాలుఁడ్ + ఇత డు = బాలు డితఁడు
ఇత డ్ + ఎవడు = ఇతఁడెవడు

అన్నిటియందును మొదటిపదము చివరి యచ్చగు ఉ లోపించినది

3 ప్రథమేతరవిభక్తి శత్రర్థక చువర్ణంబులందున్న ఉకారముసకు సంధివైకల్పికముగ నగు

సూత్రార్థము - ప్రథమావిభక్తికంకె నితరములగు విభక్తుల తొడియుకారముసకను వర్తమానకాలక్రియయొక్క కడపటి చువర్ణమునందలి యుకారముసకును సంధివైకల్పికము అనగ సంధికలిసి యొకరూపము సంధికలియక మఱియొక రూపము

విభక్తులను గూర్చి ముందుపారములో నేర్చుకొని యున్నారు ఆ విభక్తులలో ప్రథమావిభక్తిగాక మిగిలిన విభక్తులయందలి ఉకారమని భావము

విభక్తులను మనసముచేసికొని వానిలో ఉకారముండు వానిని ఎత్తివ్రాసికొనుము

నన్నున్ + అడిగె = నన్నడిగె నన్నునడిగె
నాకున్ + ఆదరువు = నాకాదరువు నాకు నాదరువు
నాయందున్ + ఆశ = నాయందాశ, నాయందునాశ

పైవానియందున్న న్ సంధిచేయునపుడు లోపించును సంధి రానియపుడు న్ పరపదమందలి అచ్చుతోకలిసి నరూపము పొందును

నాయందు + ఆశ = నాయందాశ (సంధిచేసినపుడు)
నాయందున్ + ఆశ = నాయందునాశ (సంధిచేయనపుడు)

శత్రర్థకచువర్ణ మనగ వర్తమానకాలమందలి క్రియకు గల కడపటి చువర్ణము

ఉదా – చూచుచున్ + ఏగెను = చూచుచేగెను (సంధి జరిగి నపుడు న్ లోపించినది)

చూచుచున్ + ఏగెను = చూచుచు నేగెను (సంధి జరుగనపుడు న్ లోపింపక ఏ కలిసినది)

16 ఇకార యుడాగమ సందులు

ఇకారసంధి – ఏమ్యాదుల యిత్తునకు సంధివైకల్పికము అది అని ఇది ఇని ఏది ఏని, మతి కిమ్ది లోనగునవి ఏమ్యాదులు వైకల్పికమనుటచే సంధివచ్చి ఒకరూపము సంధిరాక ఒకరూప ముండును

పై చెప్పబడిన ఏమ్యాదులయందలి ఇత్తునకు (ఇత్తు అనగ హ్రస్వేకారము) సంధివైకల్పికమని భావము

ఉదా – ఏమి + అంటివి = ఏమంటివి ఏమియంటివి

పూర్వపదమందలి ఇ లోపించినది ఏమంటివి అని అయినది సంధిరానియపుడు ఇ లోపింపదు యుడాగమము వచ్చి ఏమియంటివి అని యైనది

అట్లే మతి + ఏమిన్ = మతేమి మతియేమి

హరికిన్ + ఇచ్చె = హరికిచ్చె హరికినిచ్చె

2 మధ్యమపురుషక్రియలయందలి యి కార మున కు సంధియగును పురుషము ననుసరించి ముందుపాఠములో నేర్చి కొని యున్నారు

సూత్రార్థము — మధ్యమపురుషక్రియలయందు గల హ్రస్వ ఇకారమునకు సంధినిత్యము

కొట్టితివి + అపుడు = కొట్టితివపుడు

వీలితి + ఇపుడు = వీలితిపుడు

చెప్పితిరి + అపుడు = చెప్పితిరపుడు

కొట్టితివి వీలితి చెప్పితిరి అనునవి మధ్యమపురుష క్రియలు వానికి సంధినిత్యముగ జరుగుచున్నది

కొట్టితివి (వ్ + ఇ = వి) + అపుడు = కొట్టితివపుడు సంధి జరుగుటచే పూర్వపదమందలి చివరిఅచ్చు ఇ లోపించి పరపదాది అచ్చువచ్చినది అట్లే మిగిలినవానినికూడ సరిచూచుకొనుము

యడాగమసంధి - సంధిలేనిచో అచ్చువకంటె పరంబగు అచ్చునకు యడాగమంబగు ఈ యడాగమసంధి సంధిలేని చోటులందుమాత్రము వచ్చును

మా + అమ్మ అను ఉదాహరణమును గమనింపుడు ఇట సంధిజరుగదు ఒకవేళ సంధిచేయగలిగినచో మామ్మ అని రూపముండును అట్లు వ్రాయుట తగదు కావున ఇట్టి చోటులందు యడాగమము రావలసిన ఆవశ్యకము గలదు యడాగమ మనగ యట్ అనునది ఆగమముగ వచ్చును ఇది వచ్చువపుడు ట్ లోపించి య మాత్రము మిగులుచుండును

మా+అమ్మ = మా (మ్+అ)+అమ్మ ఇట అ అను అచ్చుకంటె అ ఆను అచ్చు పరంబగుచున్నది అట్టిచోటుల యడాగమము కలుగును

మా+య్+అమ్మ = మాయమ్మ అని యగును అట్లే మీ+ఇల్లు మొదలగునవి

17. త్రిక ఆత్వాదేశ సంధులు

త్రికసంధి - a అ ఈ ఏ లు త్రికము లనబడును b) త్రికముమీది అసంయుక్తహల్లునకు ద్విత్వంబు బహుళంబుగవగు c ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడు అచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు

అసంయుక్తమనగ మీదిహల్లుతో కూడికొనకుండుట (సంయుక్త మనగ మీదిహల్లులుతో కూడుకొనియుండుట ఉదా - త్మ్ న్మ ల్మ్ లే మొదలగునవి)

ద్విత్వమనగ ఒకేహల్లు రెండుసార్లు ఉచ్చరింపబడుట ఒకహల్లుక్రింద అదేహల్లు చేయుండుటని భావము ఉదా క్క, చ్చ న్న వ్వ మొదలగునవి

ద్విత్వమునే ద్విరుక్తమనియు పిలుతురు ఆచ్చికమనగ అచ్చుతెలుగు

(b) సూత్రార్థము - అ ఈ ఏ లమీది సంయుక్తము కాని హల్లునకు ద్విత్వము బహుళముగ కలుగును

ఆ+వల = ఆ+వ్వల b) సూత్రముప్రకారము కలిగినది

(c) సూత్రార్థము - ద్విరుక్తంబగు హల్లు త్రికమునకు పరమగుచో అచ్చుతెలుగు శబ్దముయొక్క- దీర్ఘమునకు హ్రస్వంబగును

ఆ+వ్వల=అవ్వల ఇచ్చట త్రికమగు ఆకు ద్విరుక్తమగు వ్వ పరంబగుచున్నది కావున c సూత్రప్రకారము దీర్ఘము హ్రస్వమై అవ్వల అనురూపము గలిగినది

అట్లే ఈ+వల=ఇవ్వల ఈ+కాలము=ఇక్కాలము ఏ+లోకము=ఎల్లోకము - మొదలగునవి గ్రహించునది

ఆమ్రేడితసంధి - అచ్చువకు ఆమ్రేడితంబు పరంబగు వపుడు సంధి తెఱచుగ నగును ఆమ్రేడితము ఒకమాటను రెండుమాఱు లుచ్చరించినచో రెండవసారి యుచ్చరించిన శబ్దమునకు ఆమ్రేడితమని పేరు

కొర+కొర అనుచో రెండవ పదమునకు ఆమ్రేడిత మనిపేరు వీనికి సంధి జరుగును

కొర అను మొదటిపదము చివరి అక్షరమగు ర లో గల అకు ఆమ్రేడితమగు కొర పరమగుటచే సంధిజరిగి అ లోపించి ఒ ఆదేశమై కొరొర అనురూపము గలిగినది అట్లే ఆహాహా, ఓహోహో మొదలగువానిని తెలిసికొనుము

3 ఆమ్రేడితంబు పరంబగునపుడు విభక్తిలోపంబు బహుళముగనగు

ఉదా - అప్పటికిన్ + అప్పటికిన్ = అప్పటప్పటికిన్

ఆమ్రేడితమనగ ముందుగ తెలిసికొన్నాము అప్పటికిన్ అను రెండవపదము ఆమ్రేడితము మొదటి పదమగు అప్పటికిన్ అనుదానికి ఆమేడితము పరంబగుచున్నది కావున సూత్రప్రకారము విభక్తికి (కిన్) లోపముగలిగి అప్పటప్పటికిన్ అని యయినది

అట్లే అక్కడన్ + అక్కడన్ = అక్కడక్కడన్ ఇంటన్ + ఇంటన్ = ఇంటింటన్ - మొ వానిని తెలిసికొనుము

18 పద్వాదిసంధి

పద్వాదిసంధి - పద్వాదులు పరంబగునపుడు మువర్ణమునకు లోపపూర్ణబిందువులు విధానమగు

పడు మొదలగునవి పరంబగునపుడు పూర్వపదము చివరగల మువర్ణమునకు లోపము పూర్ణబిందువులు విధానమగ గలుగును

ఉదా

భయము + పడె = భయపడె భయంపడె భయము౦డె
సూత్రము + పడె = సూత్రపట్టె సూత్రంపట్టె
సూత్రముపట్టె

పై ఉదాహరణములలో భయము సూత్రము మొదలగువానికి పడు అనునది పరంబగుటచే సూత్రముప్రకారము

మువర్ణమునకు లోపము పూర్ణబిందువు కలుగని సమయమున మామూలురూప ముండును

గజము పడియె అశ్వముపడియె మొదలగు పదముల యందలి మువర్ణములకు మువర్ణలోపము పూర్ణబిందువులు కలుగవు అని కర్తృవాచి మువర్ణములు కర్తృవాచి మువర్ణములకు పై కార్యములు గలవు

19. గసడదవాదేశసంధి

గసడదవాదేశసంధి – ప్రథమవిభక్తి పరుషములకు గసడదవలు బహుళముగనగు

సూత్రార్థము – ప్రథమావిభక్తి ప్రత్యయములమీది పరుషములకు గసడదవలు బహుళముగనగు మీది అనగ ప్రథమావిభక్తి ప్రత్యయములకు పరమైన పరుషములు గసడదవలగు

పరుషములు కచటతపలని ముందే తెలిసికొని యున్నారు బహుళము అనగనేమో ముందుపారములో తెలిసికొన్నారు

ఉదా – వాడు+కొట్టె = వాడుగొట్టె వాడుకొట్టె
అపుడు+చనియె = అపుడుసనియె అపుడుచనియె
నీవు+టక్కరివి = నీవుడక్కరివి నీవుటక్కరివి
వారు+పోయిరి = వారువోయిరి వారుపోయిరి

పై ఉదాహరణములలో పరుషములు గసడదవలుగ మారినవి బహుళమందు విభాషాపదముచే సంధివచ్చిన రూపము రానిరూపము కలిగినవి

ఈ సంధి తెలుగులమీదనున్న సంస్కృత పరుష ములకు వర్తించదు అనగ తెలుగులమీది సంస్కృత పరుష ములకు గ స డ ద వ లు రావని యర్థము

ఉదా - వీరు + చక్రపాణి = వీరుచక్రపాణి
ఆయది + టంకృతి = ఆయదిటంకృతి
వాడు + తపస్వి = వాడుతపస్వి
వాడు + కామారి = వాడుకామారి

పై ఉదాహరణములలోగల పరపదములన్నియు అనగ చక్రపాణి టంకృతి మొదలగునవి సంస్కృతపదములు వాని తొలిపరుషములు సాంస్కృతికపరుషములు కావున వానికి గ స డ ద వ లు రాదు ఈ గ స డ ద వాదేశము మాటి యొక్కచోటునందును గలదు

ద్వంద్వసమాసమునందు మొదటిపదము తరువాతగల్గు పరుషములు గ స డ ద వ లగును

ఉదా - కూర + కాయ = కూరగాయలు
కాలు + చేయి = కాలుసేతులు
తల్లి + తండ్రి = తల్లిదండ్రులు

పై ఉదాహరణములన్నియు ద్వంద్వసమాసములు ద్వంద్వసమాసమును గూర్చి ముందే తెలిసికొనియున్నారు

20. ద్విరుక్త టకారసంధి

ద్విరుక్త టకారసంధి - కటు చిటు, కడు, నడ నిడు శబ్దముల అడల కచ్చు పరమగునపుడు ద్విరుక్తటకారమగు

ఉదా - కుఱు + ఉసురు = కుట్టుసురు
చిఱు + ఎలుక = చిట్టెలుక
నిడు + ఊరుపు = నిట్టూర్పు

ద్విరుక్తటకారము అనగ రెండుమాటలు ఉచ్చరించు నట్టి టకారము (ట్ట) కుఱు చిఱు, కడు నడు నిడు మొదలగు శబ్దములయందలి ఱ డ లకు అచ్చుపరమైనచో ట్ట కారమునచ్చును ఱ డ ల స్థానములో (ట్ట) వచ్చును

పై ఉదాహరణములలో మొదటిపదములయిన కుఱు చిఱు నిడు శబ్దములలోని ఱ డ ల కచ్చులు పరమైనవి వానికి అనగ ఱ డ లకు ద్విరుక్తటకారము (ట్ట) వచ్చినది

కుఱు + ఉసురు = కు(ఱు ట్టు + ఉసురు = కుట్టుసురు

21 ప్రాతాదిసంధి

సమానమునఁ బ్రాఁతాదుల తొలియచ్చుమీఁది వర్ణములకెల్ల లోపము బహుళముగ నగు

ప్రాఁత మొదలగువాని మొదటియచ్చు తరువాతి యక్షరమునకు లోపము బహుళముగనగు ప్రాఁత అను దానిలో మొదటిఅచ్చగు ఆ కు తరువాతనున్న త వర్ణము అర్థబిందు సహితముగ లోపించును

ఉదా - ప్రాఁత + ఇల్లు = ప్రాయిల్లు, ప్రాతయిల్లు
లేఁత + దూడ = లేదూడ లేతదూడ

పై ఉదాహరణములందు ప్రా త లే త అనుపదముల తొలియచ్చుమీది హల్లు అర్థబిందు సహితముగ లోపించినది

బహుళము అనుటచే లోపించినరూపము, లోపింపనిరూపము రెండుండును లోపించినపుడు ప్రాయిల్లు అనురూప ముండును లోపింపనపుడు ప్రాఁతయిల్లు అనియుండును

3 లుప్తశేషంబునకు పరుషములు పరములగునపుడు నుగాగమంబగు లుప్తశేషమనగ పై సూత్రముప్రకారము లోపింపగ మిగిలిన అక్షరము ప్రాఁత అనుదానిలో పై సూత్రముచే ఁత లోపించి ప్రా మాత్రము మిగిలినది దానిని లుప్తశేషమందురు దానికి పరుషములు (క చ ట త ప) పరములగునపుడు నుగాగమంబగు

ప్రాఁత + కెంపు ప్రాకాదుల తొలియచ్చుమీది వర్ణ ములకెల్ల లోపము బహుళముగనగు అను సూత్రముచే

ప్రా + కెంపు అనిమాత్రమే మిగులును ఈ సూత్ర ప్రకారము నుగాగమము కలుగును

ద్రుతసంధి సూత్రముల ప్రకారము ప్రాఁగెంపు అని యగును సంధికానియపుడు ప్రాతకెంపు అనురూపముండును

ఉదా - లేత + కొమ్మ = లే గొమ్మ లేతకొమ్మ
పూవు + తోట = పూ దోట, పూవుతోట
కొను + తీగ = కొఁదీగ కొనుతీగ

మొదలగువానియందును సంధివచ్చినరూపము రానిరూపము రెండును ఉండును

3 క్రొత్త శబ్దమునకు ఆద్యక్షరశేషమునకు కొన్ని యెడల నుగాగమము కొన్నియెడల మీదిహల్లునకు ద్విత్వ మును వగు

క్రొత్త శబ్దమునకు ప్రాశాదుల తొలియచ్చుమీది వర్ణములకెల్ల లోపంబు బహుళంబుగవగు అను సూత్రముచే త్త అనునది లోపించి క్రొ మాత్రము మిగులును అట్టి అద్యుత్తరశేషమునకు కొన్నియెడల నుగాగమము, కొన్ని యెడల మీదిహల్లునకు ద్విత్వమును గలుగును

క్రొత్త+చాయ = క్రొంజాయ
క్రొత్త+దెమట = క్రొందెమట
క్రొత్త+పసిడి = క్రొంబసిడి

పై ఉదాహరణములయందు క్రొత్త శబ్దమునందలి త్త ప్రాశాదుల తొలియచ్చులమీది అను సూత్రముచే లోపించి పై సూత్రప్రకారము నుగాగమము కలిగినది

క్రొత్త+కారు = క్రొక్కారు
క్రొత్త+గండి = క్రొగ్గండి

పై ఉదాహరణములలో నుగాగమముకాక మీది హల్లునకు ద్విత్వము కలిగినది

22. పుంస్వాదేశసంధి

కర్మధారయమునందు మువర్ణమునకు పుంపులగు కర్మధారయసమాసమునందు మువర్ణమునకు పుంపు అనునవి కలుగునని భావము

ఉదా -

సరసము+మాట = సరసపుమాట సరసంపుమాట
విరసము+వచనము = విరసపువచనము విరసంపువచనము

పై ఉదాహరణములు కర్మధారయ సమాసమునకు చెందినవి వానియందుగల మువర్ణమునకు పు ంపు వర్ణములు క్రమముగ గలిగినవి

23. పడ్‌పవర్ణాదేశసంధి

సమాసమునందు నాము మొదలగు శబ్దములయందలి కనుము మొదలగు శబ్దములయందలి మువర్ణమునకు పడ్‌పవర్ణంబులగు

ఉదా - పాము + హృదయము = పాఁపహృదయము
నాము + చేను = నాఁపచేను
పాము + జన్నిదము = పా పజన్నిదము

24 టుగాగమ, రుగాగమ సంధులు

టుగాగమసంధి - కర్మధారయమందు ఉత్తునకు అచ్చు పరంబగునపుడు టుగాగమంబగు సూత్రమునగల ఉత్తునకు హ్రస్వ ఉకారమని యర్థము

ఉదా - కటుకు + ఎటుకు = కటుకుటెటుకు
నిగ్గు + అద్దము = నిగ్గుటద్దము
కటుకు + అమ్మ = కటుకుటమ్మ
సరసపు + ఆలుక = సరసపుటలుక మొదలగునవి

రుగాగమసంధి - పేదాది శబ్దములకు అలు శబ్దము పర మగునపుడు కర్మధారయమునందు రుగాగమంబగు

పేదాదిశబ్దములు = పేద బీద ముద్ద బాలెంత, కొమ జవ, అయిదవ మొదలగునవి

పేద + ఆలు = పేద + రు + ఆలు = పేదరాలు
బీద + ఆలు = బీద + రు + ఆలు = బీదరాలు
బాలెంత + అలు = బాలెంత + రు + ఆలు =
బాలెంతరాలు

పై ఉదాహరణము లన్నింటికి రుక్ ఆగమముగ వచ్చినది రుక్ లోని క్ అనునది లోపించును సంధి కర్మ ధారయసమాసమునందే జరుగును

2 కర్మధారయంబున తత్సమశబ్దములకు ఆలు శబ్దము పరమగునపుడు అత్వమునకు ఉత్వము రుగాగమంబునగు కర్మధారయసమాసమున తత్సమశబ్దములకు మాత్రము ఆలు శబ్దము పరమైనచో అత్వమునకు ఉత్వము రుగాగమము కలుగును

ఉదా - ధీర + ఆలు = ధీరురాలు
గుణవంత + ఆలు = గుణవంతురాలు

ధీర గుణవంత శబ్దములు తత్సమములు వానికి ఆలు శబ్దము పరమైనది సూత్రప్రకారము అత్వమునకు ఉత్వము గలిగి ధీరు + ఆలు గుణవంతు + ఆలు అనియైనది రుగాగమము గలిగి ధీరురాలు, గుణవంతురాలు అనురూపములు గలిగినవి ఈసంధి కర్మధారయసమాసమునందు ఆలు శబ్దము పరంబగునపుడు మాత్రము జరుగునని తెలిసికొన వలయును

2 కర్మధారయమునందు పేర్వాదిశబ్దములకు అచ్చు పరంబగునపుడు టుగాగమంబు విభాషగనగు

పేర్వాదులు - పేరు చిగురు పొదరు మొదలవి

పై శబ్దములకు అచ్చుపరంబగునపుడు టుగాగమము కర్మధారయసమాసమున విభాషగ నగు

పేరు + ఉరము = పేరుటురము పేరురము

చిగురు + ఆకు = చిగురాకు చిగురుటాకు

పొదరు + ఇల్లు = పొదరుటిల్లు పొదరిల్లు

పేర్వాదిశబ్దములకు అచ్చు పరంబగుచున్నది టుగాగమము వచ్చినది విభాష కావున సంధి (టుగాగమము)వచ్చిన రూపము, రానిరూపము రెండును ఉండును రెండవ టుగాగమము రానిరూపము ఉకారసంధి అగును

ప్రశ్నలు

1 సంధియన నేమి? రెండుదాహరణము లిమ్ము

2 ఉకారసంధిని గూర్చి వ్రాయుము

3 . హ్రస్వాదిసంధి సూత్రములు వ్రాయుము

4 యడాగమసంధి ఎప్పుడు వచ్చును?

5 త్రికసంధిని ఉదాహరణసహితముగ తెలుపుము

6 టుగాగమ, రుగాగమ సంధులను సోదాహరణముగ వివరింపుము

7 క్రొంబసిడి క్రొంజాయ విడదీసి సంధిసూత్రము వ్రాయుము

8 వీడు+చక్రపాణి అనుచోట ౫ స డ ద వాడేశసంధి వీలరాదు?

9 ద్విరుక్తము సంయుక్తము అనగానేమో తెలిపి రెండేసి ఉదాహరణము లిమ్ము

10 మేనల్లుఁడు, రాము డతఁడు – విడదీసి సంధినామములు పేర్కొనుము

11 వీమ్యాదు లేవి?

12 శత్రర్థకమన నేమి? ఉత్తు అత్తు అన నేమి?

13 పుంప్వాదేశసంధి టుగాగమసంధి సూత్రముల వ్రాసి రెండేసి యుదాహరణముల నిమ్ము

14 పజ్ పవర్ణాదేశసంధి సూత్రము వ్రాయుము

15 త్రికము లేవి

16 ద్విరుక్తటకారసంధి సూత్రము వ్రాసి రెండు ఉదాహరణముల నిమ్ము

17 ఈ క్రిందివానిని విడదీసి సంధినామములు వ్రాయుము –

1 సుఖపెట్టు, 2 వన్నెల 3 దీనురాలు, 4 అన్నదమ్ములు, 5 ఇబ్బంగి, 6 పుట్టినిల్లు 7 ధైర్యపడిరి, 8 ప్రియురాలు, 9 మదపుటేనుగు, 10 వీమన్నన్ 11 నాకు నిష్టులే 12 ముక్కుసెవులు 13 నిర్వాహకురాలు 14 అమ్మడుగు 15 పాపహృదయము 16 తల్లికిచ్చిన, 17 పదంపడి, 18 ఇక్కాలము, 19 ఉడివోని 20 చేసాచు 21 పగసనన్, 22 ప్రాగెంపు

25 సంస్కృత సందులు

మనభాషయందు సంస్కృత సమపదములు చాలవర కుండటచే సంస్కృతసంధులలో ముఖ్యమైనవానిని తెలిసికొన వలయును

1 సవర్ణదీర్ఘసంధి 2 గుణసంధి 3 యణాదేశ సంధి 4 వృద్ధిసంధి

1 సవర్ణదీర్ఘసంధి - అ ఇ ఉ ఋ ఌలకు సమాన మైన (అవియే) వర్ణములు పరంబగునపుడు ఆ రెండక్షరములకు మాఱుగ దీర్ఘమేకాదేశ మగును పైన చెప్పబడిన అ ఇ ఉ ఋ ఌలు హ్రస్వములైన, దీర్ఘములైన కావచ్చును సవర్ణమనగ సమానమైన వర్ణము అని అర్థము

ఉదా - విష+అన్నము=విష్+అ+అ+న్నము = విషాన్నము (అ+అ=ఆ) కవి+ఈశ్వరుడు=కవ్+ఇ+ ఈ+శ్వరుడు=కవీశ్వరుడు (ఇ+ఈ=ఈ) మధు+ఉదకము =మధ్+ఉ+ఉ+దకము = మధూదకము (ఉ+ఉ=ఊ) పితృ+ఋణము = పిత్+ఋ+ఋ+ణము = పిత్రృణము (ఋ+ఋ=ౠ)

పై ఉదాహరణము లన్నిటియందును సవర్ణములయిన అచ్చులకు బదులుగ దీర్ఘము వచ్చినది

2 గుణసంధి -అకార, ఆకారములకు ఇ ఉ ఋ ఌ లు హ్రస్వములుగాని దీర్ఘములుగాని పరమైనయెడల వానికి

క్రమముగ ఏ ఓ అర్, అల్ అనునవి ఆదేశమగును క్రమమనుటచే అకారమునకు ఇ పరమగుచో ఏ అను గుణవర్ణమును ఉ పరమగుచో ఓ అను గుణవర్ణమును - ఋ ఌ లకు అర్ అల్ అను గుణవర్ణములను వచ్చునని భావము

ఉదా - దేవ+ఇంద్రుడు = దేవ+అ+ఇ+ంద్రుడు = దేవేంద్రుడు (అ+ఇ=ఏ) పురుష+ఉత్తముడు = పురుష్+అ+ఉ+త్తముడు = పురుషోత్తముడు (అ+ఉ=ఓ) రాజ+ఋషి = రాజ్+అ+ఋషి = రాజర్షి (అ+ఋ=అర్) తవ+ఌకారము = తవ్+అ+ఌ+కారము = తవల్కారము (అ+ఌ=అల్

పై ఉదాహరణములలో క్రమముగ అకారమునకు ఇ ఉ ఋ ఌ లు పరముగాగ వాని గుణవర్ణములగు ఏ ఓ అర్ అల్ అనునవి వచ్చినవి

3 యణాదేశసంధి - ఇ ఉ ఋ ఌ లకు సమానము గానటువంటి వర్ణములు పరంబగునపుడు క్రమముగ వానికి య వ ర ల లు వచ్చును క్రమమనుటచే ఇకు సమానము కానటువంటివర్ణము పరమైనచో య వచ్చును ఉకు వ వచ్చును ఋకు ర వచ్చును ఌకు ల వచ్చునని యర్థము

ఇ ఉ ఋ ఌ లకు సమానమైన వర్ణములు అవియే అవిగాక మిగిలిన వర్ణములు సమానము కానటువంటివి

ప్రతి+అక్షము=ప్రత్యక్షము (త్+ఇ=) ఉదాహరణమున తి యందుగల ఇకి సమానముకానటువంటి అ పరమగుటచే య వచ్చినది

అట్లే తరు+అగ్రము=తర్వగ్రము (ఉ+అ=వ)

పితృ+అర్థము=పిత్రర్థము (ఋ+అ=ర)

ళ+ఆకృతి=లాకృతి (ళ+ఆ=ల)

పై ఉదాహరణములందు ఉకు అ పరమైనపుడు వ ఋకు అ పరమైనపుడు ర ళకు అ పరమైనపుడు ల వచ్చినవి ఈ య వ ర ల ను యణ్ణులని వ్యవహరింతురు

4 వృద్ధిసంధి – అకారమునకు ఏ ఐ లు పరంబగునపుడు ఐ కారమును ఓ ఔ లు పరంబగునపుడు ఔ కారమును వచ్చును అనగ అకారమునకు ఏ పరమైనపుడు వాని రెంటిస్థానమున ఐ కార మాదేశమగును అట్లే అకారమునకు ఐ కారము పరమగునప్పుడును ఐ కార మాదేశమగును సూత్రమునందలి అకారముచే అకార ఆకారములు గ్రహింపవలయును

దేవ+ఐశ్వర్యము=దేవైశ్వర్యము (అ+ఐ=ఐ)

ప్రథమా+ఏకవచనము=ప్రథమైకవచనము (ఆ+ఏ=ఐ)

దురిత+ఓఘము=దురితౌఘము (అ+ఓ=ఔ)

మహా+ఔన్నత్యము=మహౌన్నత్యము (ఆ+ఔ=ఔ)

ప్ర శ్న లు

1 సవర్ణదీర్ఘసంధిసూత్ర మేది?

2 విసాన్నము అనుదానిని విడదీసి సంధిసూత్రముతో సమన్వయింపుము

3 గుణసంధి వృద్ధిసంధి సూత్రములను వ్రాసి రెండేసి ఉదాహరణము లిమ్ము

4 యణాదేశసంధిని వివరింపుము

5 ఈ క్రిందివానిని విడదీసి సంధినామములను పేర్కొనుము –

1 కపటాలింగనము 2 యాత్రార్థి 3 భారశావ తరణము 4 విద్యాభ్యాసము 5 కుంతలేశ్వరుడు, 6 పురు షోత్తముడు 7 మత్తేభము, 8 జ్ఞానోదయము 9 ప్రత్య ఱము 10 గత్యంతరము 11 ప్రత్యేకము 12 అభ్యు న్నతి 13 పరమౌషధము 14 పరమైక్యము

26 స మా స ము లు

అర్థవంతములయిన పదములు రెండుగాని అంతకంటె ఎక్కుడుగాని ఒకచోచేరి ఏకపదమై అర్థవంతమగుట సమా సము సామాన్యముగ పదములయందలి విభక్త్యాదులనువిడిచి వార్చి చివరిపదమునకు విభక్తిచేర్చిన సమాసమగును

తెల్లగుట్టము అను సమాసమును పరిశీలింతము తెల్ల గుట్టము లో రెండుపదము లున్నవి మొదటిది తెల్ల ని రెండవది గుట్టము ఈ అర్థవంతములయిన రెండుపదములు

కలియుటచే తెల్లని అను పదములోని విభక్తి లోపించి పర పదముతో కలసి తెల్లగుఱ్ఱము అని యయినది అట్లే వల్ల యూవు రాముబాణము మొదలగునవి

ఇట్లు రెండుపదములు కలసి సమాసముగ మారినపిదప దానిని వీసమాసమో తెలిసికొనవలయును ఏ సమాసమో తెలిసికొనవలయునన్న సమాసమునకు విగ్రహ వాక్యము ఎఱుంగవలయును

విగ్రహవాక్యము వ్రాయుట - సమాస మేర్పడునపుడు లోపించిన విభక్తులను చేర్చిచెప్పుట విగ్రహము లోపించిన వానిని జాగరూకతతో గమనించి విభక్తులనుచేర్చి విగ్రహము చెప్పవలయును

ఉదా - రాజభటుడు అనునది సమాసము దానికి విగ్రహవాక్యము రాజయొక్క-భటుడు లోపించిన యొక్క-అను విభక్తి చేర్చుటచే అది విగ్రహవాక్య మయినది

సమాసము లైదు విధములు - (1) తత్పురుషము (2) కర్మధారయము (3) ద్విగువు (4) బహువ్రీహి, (5) ద్వంద్వము

ఈ సమాసములలో కొన్ని యెడల సమాసములను పొందు పదములన్నియు ప్రధానమై యుండును మరికొన్ని యెడల ఉత్తరపదము మరికొన్ని యెడల ఇతరపదములు ప్రధానములై యుండును క్రమముగ వీసమాసమున ఏయే పదములు ప్రధానములో పరిశీలింతము

27. తత్పురుషము

మొదటిపదముచివర ద్వితీయాది విభక్తులు (ద్వితీయ విభక్తులు) మొదలగువచ్చునెడల తత్పురుషసమాస మగును సమాసమును మొదట విడదీసి లోపించిన విభక్తినిచేర్చి విగ్ర హము వ్రాయవలయును అప్పుడు మొదటిపదము చివర ఏవిభక్తియున్న అది ఆవిభక్తి తత్పురుష యగును

ఉదా – దొంగభయము – దొంగవలనభయము వలన అనునది పంచమీవిభక్తిప్రత్యయము కావున నిది పంచమీ తత్పురుష మనబడును కావున ఆయా విభక్తిప్రత్యయములను బట్టి తత్పురుషమునకు ద్వితీయాదిభేదములు గలవు

ఉదా

నెలకాల్పు – నెలను కాల్పు (ద్వితీయా తత్పురుష)
పెరుగన్నము – పెరుగుకోడ అన్నము (తృతీయా త)
గోహితము – గోవులకొఱకు హితము (చతుర్థీ త)
దొంగభయము – దొంగవలనభయము (పంచమీ త)
రామునిబాణము – రామునియొక్క బాణము (షష్ఠీ త)
బ్రాహ్మణశ్రేష్ఠుడు – బ్రాహ్మణులయందు శ్రేష్ఠుడు (సప్తమీ త)

28. కర్మధారయము

విశేషణ విశేష్యములకగు సమాసము కర్మధారయము

1 విశేషణ పూర్వపదకర్మధారయ — విశేషణము పూర్వపదముగను విశేష్యము ఉత్తరపదముగనుండు సమా

సము విశేషణ, విశేష్యములను గూర్చి ముందుపారములో నేర్చుకొనియున్నారు

నీలఘటము – నీలవర్ణముగల ఘటము
తెల్ల శామర – తెల్లనైన శామర

పై సమాసములలో నీల తెల్ల అనునవి ఘటము శామర' అను విశేష్యములకు విశేషణములు సమాసమువందలి పూర్వ పదములుగ నున్నవి శావున అవి విశేషణపూర్వపదకర్మ ధారయము లనదగును

2 విశేషణ ఉత్తరపదకర్మధారయ — విశేష్యము పూర్వపదముగను విశేషణము ఉత్తరపదముగను ఉండు సమాసము విశేషణోత్తరపదకర్మధారయము

కపోతవృద్ధము – వృద్ధమైన కపోతము
తమ్ము గుట్టము – కట్టయైన తమ్ముడు

పై ఉదాహరణములలో కపోతము తమ్ముడు అనునవి విశేష్యములు వృద్ధము కట్టము అనునవి విశేషణములు విశేషణము లుత్తరపదములుగ నున్నవి శావున వానిని విశేషణోత్తర పదకర్మధారయము లనదగును

3 విశేషణోభయపదకర్మధారయము — రెండు యెడల విశేషణములకే సమాసమగుటయు రెండు యెడల విశేషణములకే సమాసమైనచో ఉభయానిని విశేషణోభయపదకర్మధారయ మందురు



శీతోష్ణము – శీతమయిన ఉష్ణము
శుక్లకృష్ణము – శుక్లమైన కృష్ణము

పై ఉదాహరణములలో శీతము ఉష్ణము అనునవియు శుక్లము కృష్ణము అనునవియు విశేషణములు ఒకే సమాసమున గల రెండేసి పదములందు విశేషణములగుటచే విశేషణోభయపదకర్మధారయ మనబడును

4 ఉపమాన పూర్వపదకర్మధారయము – విశేషణ పూర్వపదకర్మధారయమునందు విశేషణ మెట్లు పూర్వపదముగ నుండునో అట్లే దీనియందు ఉపమానము పూర్వపదముగ నుండును ఉపమానమును పూర్వపదముగ పొందియున్న సమాసమును ఉపమాన పూర్వపదకర్మధారయ మందురు

(ఉపమానము అనుదానికి పూర్తివివరణము ఉపమాలంకారమున చూడుము)

ఒకవస్తువును వేరొక వస్తువుతో పోల్చినపుడు ఏ వస్తువుతో పోల్చితన్నామో ఆవస్తువు ఉపమాన మనబడును అట్టి ఉపమానము పూర్వమందు గలిగినచో దానిని ఉపమాన పూర్వకర్మధారయ మందురు

మేఘశ్యాముడు – మేఘమువలె శ్యాముడు
తేనెమాటలు – తేనెవంటి మాటలు

పై ఉదాహరణములలోగల మేఘము తేనె అనునవి ఉపమానములు సమాసమున పూర్వపదములుగ గలవు కావున అవి ఉపమాన కర్మధారయములు

5 ఉపమాన ఉత్తరపదకర్మధారయ - పై సమాసము వలెగాక ఉపమానము ఉత్తరపదముగనున్న చో వది ఉపమాన ఉత్తరపదకర్మధారయ మగును

కరసారసమ్ములు - సారసములవంటి కరములు
పాదారవిందము లు - అరవిందములవంటి పాదములు

పై ఉదాహరణములయందు (సమాసములలో) సారసములు అరవిందము లు అనునవి ఉపమానములు అవి ఉత్తరపదము లుగ నున్నవి శావున అని ఉ ఉ కర్మధారయము లగును

6 సంభావనాపూర్వపదకర్మధారయ — సంజ్ఞానామ వాచకము పూర్వపదముగగల సమాసము సంభావనాపూర్వ పద కర్మధారయము సంజ్ఞయవగ పేరు

చింత చెట్టు - చింతయను చెట్టు
దశరథమహారాజు - దశరథు డను మహారాజు

పై ఉదాహరణములలో గల చింత దశరథ అనునవి సంజ్ఞా నామవాచకములు ఇవి పూర్వమందుండుటచే సంభావనా పూర్వపదకర్మధారయ మయినది

7 త్రికపూర్వపదకర్మధారయ -త్రికములవగ ఆ ఈ ఏ లని త్రికపదిలో నేర్చుకొనియున్నారు అట్టి ఆ ఈ ఏలు (అనువానిలో ఒకటి) పూర్వపదముగ నున్న చో ఆ సమాస మును త్రికపూర్వపదకర్మధారయ యందురు

ఏ మనుష్యుడు ఆ బాలుడు, ఈ పురుషుడు

పై ఉదాహరణములలో ఆ ఈ,ఏ లు త్రికములు ఆబాలుము అనుదానిలో ఆ అనునది పూర్వపదముగ నున్నది అట్లే

ఈ పురుషుడు ఏ మనుష్యుడు అనువానియందును ఈ ఏ లు (ప్రత్యయములు) పూర్వపదములుగ నున్నవి

8 ద్విగుసమాసము – ద్విగు స మా స ము కర్మ ధారయ సమాసమువలె విశేషణ విశేష్యములకలయిక కాని యీ సమాసమునందు పూర్వపదముగల విశేషణము సంఖ్యా వాచకవిశేషణమై యుండును

మూడుజగములు - ముజ్జగములు
మూడులోకములు – ముల్లోకములు

పై ఉదాహరణములలో ముజ్జగములు ముల్లోకములు అను సమాసములలో మూడు అనునది విశేషణము జగములు, లోకములు అనునవి విశేష్యములు మూడు' అనునది పూర్వపదముగ నున్నది అదియు సంఖ్యావాచకము కావున సంఖ్యావాచకవిశేషణము పూర్వమందుండుటచే వీనిని ద్విగు సమాసము లనదగును

29 ద్వం ద్వ స మా స ము

ద్వంద్వసమాసము – ఉభయపదార్థ ప్రధానము ద్వం ద్వము ఉభయపదార్థప్రధానమన సమాసమందున్న పదము లన్నియు ముఖ్యములు కావలయును వీని విగ్రహములందు సముచ్చయములయిన యు ను లు చేర్చుట జరుగుచుండును

రామలక్ష్మణులు తల్లిదండ్రులు కలిమిలేములు
రాముడను లక్ష్మణుడను తల్లియు తండ్రియు
కలిమియు లేమియు

అనునవి వానికి క్రమముగ విగ్రహవాక్యములు పై ఉదా హరణము లన్నింటియందును గల పదములన్నియు ముఖ్య ములు రామలక్ష్మణులు అనుదానియందు రాముడు లక్ష్మ ణుడు అను రెండుపదములును ముఖ్యములు అట్లే తల్లి దండ్రులు కలిమిలేములు మొదలగువానియందు గల రెండేసి పదములును ముఖ్యములు

30. బహువ్రీహిసమాసము

అన్యపదార్థము బహువ్రీహిసమాసము అన్యమనగ ఇతరమని యర్థము సమాసమున గల పదములకంటెను ఇతరపదమే ప్రధానముగ నుండును అదెట్లో పరిశీలింతము

ముక్కంటి దశకంఠుడు అనువాని విగ్రహములు మూడుకన్నులుగలవాడు పదికంఠములుగలవాడు మూడు కన్నులు అనువానికి ప్రధానములేక అనికలవాడు ఈశ్వరుడు అను పదమునకే ప్రధానము కావున సమాసమునగల పదము లకు ప్రాధాన్యములేక వేరొకపదార్థము ముఖ్యముగ నున్నది అట్లే దశకంఠుడు అను సమాసమునందును దశ కంఠము అను పదములు ప్రధానములుగాక అన్యపదార్థప్రధాన మగు చున్నది కావున అన్యపదార్థప్రధానము బహువ్రీహి యన బడును

విగ్రహవాక్యము కలవాడు, కలది అనునవి వచ్చిన యెడల దానిని బహువ్రీహిసమాసమందురని గుర్తుంచుకొన వలయును

31. అవ్యయీభావము

అవ్యయీభావము -పూర్వపదార్థప్రధానము అవ్యయీభావము ఈ సమాసమున పూర్వపదము అవ్యయముగ నుండును నిర్జనము అనుదానికి జనములేమి' అని అర్థము ఇట లేమి ని తెలుపు నిస్ అనునది ప్రధానము కాని జనము ప్రధానము కాదు

అట్లే ప్రత్యక్షము యథాశక్తి సముద్రము ప్రతిపర్వ తము మొదలగునవి

32 నఞ్ తత్పురుష

నఞ్ తత్పురుష సమాసము - అకార నకారములు సమాసాదినుండి వ్యతిరేకార్థము బోధించునేని నఞ్ తత్పురుష సమాసము

సంస్కృతమున వ్యతిరేకార్థమును తెలుపునది న అది అచ్చుపరంబగుచో అన్ గ మారును హల్లుపరమైనచో అ గ మారును

ఉదా - న+ఉచితము=అనుచితము

న+బ్రాహ్మణుడు=అబ్రాహ్మణుడు

విగ్రహవాక్యములందు కానిది కానివాడు కాదు మొదలగునవి వచ్చినచో సామాన్యముగ నఞ్ తత్పురుష మను

33. రూపకసమాసము

అవధారణ పూర్వపదముగ గలది అవధారణ ఆవగ ఒకవస్తువును మరియొకవస్తువుగ నారోపించుట దీనికే అవధారణాపూర్వపదయోనియు పేరుగలదు

ఉదా – సంసారసాగరము – సంసారము అనెడు సాగరము
అజ్ఞానాంధకారము – అజ్ఞానమనెడి అంధకారము

మొదలగునవి ఉదాహరణములు

ప్ర శ్న లు

1 సమాసము లేర్పడు విధమును తెలుపునది విగ్రహమును కూర్చు విధమెద్ది?

2 ద్వంద్వముపందు వేయే పదములు ప్రధానములు? రెండు ఉదాహరణముల నిమ్ము

3 బహువ్రీహిసమాసము నెట్లు గనుగొందువు?

4 ద్విగుసమాసమును గనుగొను టెట్లు?

5. అవ్యయీభావము షష్ఠీతత్పురుషసమాసములు వీర్పడు విధమును తెలుపుము రెండేసి ఉదాహరణముల నిమ్ము

6 రూపకసమాసము ఎట్లు చెప్పుదురు

7 ఈ క్రిందివానికి విగ్రహవాక్యములు వ్రాసి ఏ సమాసములో తెలుపుము

1 మధురనాదము 2 వీరభటుడు 3 శీతలవాయువులు 4 చెఱువునీరు, 5 రామలక్ష్మణులు, 6 తెల్లనియావు, 7 భీమార్జునులు, 8 అసంఖ్యాకములు 9 విద్యా

వ్యాప్తి 10 రాజ్యస్థాపనము 11 దేశాభివృద్ధి 12 అజ్ఞానము 13 బాల్యానుభవములు, 14 సహప్రాతుడు 15 శతముఖుడు 16 మదనసుందరుడు, 17 పంచవర్షప్రణాళికలు, 18 ప్రజాసేకము, 19 నిటలాక్షుడు, 20 బ్రాహ్మణపుంగవుఁడు 21 కీర్తిశరీరము, 22 కనికోకిల

34 సమాధానములు వ్రాయునపుడు విద్యార్థులుచేయు దోషములు

విద్యార్థులు వ్యాసరచనయందుగాని సమాధానములు వ్రాయునపుడుగాని దోషములు వ్రాయుట పరిపాటి వానియందు కొన్నింటిని తెల్పెదను

1 వట్టువసుడికి బ్రాపడి వ్రాయుట

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
బ్రహ్మి	కృషి	బ్రీప్తి	తృప్తి
ద్రుఢము / ధృఢము	దృఢము	పిత్రు	పితృ
		బ్రుహస్పతి	బృహస్పతి
క్రిష్ణుడు	కృష్ణుడు	సంస్కృతము	సంస్కృతము
క్రూతుడు	క్రూరుడు	భ్రుత్యుడు	భృత్యుడు

2 థకారమును ధకారముగను, ధకారము థకారముగ వ్రాయుట

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
అర్థము(=ధనము)	అర్థము	కధ	కథ
	దీర్ఘము	విధ్యార్థులు	విద్యార్థులు
	బాధ	రాథ	రాధ

3 శకారమునకు సకారము సకారమునకు శకారము వాడుట

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
అభ్యశించు	అభ్యసించు	ప్రకాసించు	ప్రకాశించు
నివశించు	నివసించు	రస్మి	రశ్మి
శీత	సీత	సూరులు	శూరులు
		(వీరులను నర్థమున)	

4 ఉకారమునకు మాఱుగ వుకారము వ్రాయుట

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
వుత్తరము	ఉత్తరము	వుత్సాహము	ఉత్సాహము
వుష్ణము	ఉష్ణము		

కారమునకు ణకారమును ణకారమునకు నకారము వాయుట

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
నిర్ణయము	నిర్ణయము	నిర్ణిద్రత	నిర్నిద్రత
త్రిణయనుడు	త్రినయనుడు		

6 ద్రుతప్రకృతికములు కలుగ వాడుట

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
చాలా	చాల(న్)	కూడా	కూడ(న్)
ఇంకా	ఇంక(న్)	చాలని	చాలునని
నిండా	నిండ(న్)	(చాలున్+అని)	

7. ప్రథమావిభక్తి ప్రత్యయమగు 'డు'కు మాఱుగ 'ను' వ్రాయుట :

తప్ప	ఒప్ప	తప్ప	ఒప్ప
అతను	అతడు	ఇతను	ఇతడు

8. ఒత్తులు తొలుగుటయు మాఱుచేయుట :

తప్ప	ఒప్ప	తప్ప	ఒప్ప
భాధ	బాధ	బేధము	భేదము

9. ఇతరములు :

తప్ప	ఒప్ప	తప్ప	ఒప్ప
తఱుణము	తర్ణము	అజ్ఞ	ఆజ్ఞ
కష్టము	కష్టము	గ్రుహస్తుడు	గృహస్థుడు
గ్రామకర్ణము	గ్రామకరణము	దేముఁడు	దేవుఁడు
నిముషము	నిమిషము	విద్యుశ్చక్తి	విద్యుచ్ఛక్తి
దేశస్తులు	దేశస్థులు	పుణ్యము	పుణ్యము
మహత్వము	మహత్త్వము	తత్వము	తత్త్వము
సైన్యికులు	సైనికులు	షష్టివిభక్తి	షష్ఠివిభక్తి
తెలుసుకొను	తెలిసికొను	చేసుకొనెను	చేసికొనెను
ఇడుములు	ఇడుమలు	బాష	భాష
భాల్యము	బాల్యము	శాశ్వితము	శాశ్వతము
శ్రేష్టము	శ్రేష్ఠము	అతిధి	అతిథి
		ప్రాదఃకాలము	ప్రాతఃకాలము